

నల్లగొండ శివారు పానగల్ పచ్చల సోమేశ్వరాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

పలు ఆలయాల్లో మంత్రి కోమటిరెడ్డి పూజలు

రామగిరి: మహాశివరాత్రిని పురస్కరించుకుని పానగల్ ఛాయా, పచ్చల సోమేశ్వరాలయాలు తిప్పర్తి మ ండలం రామలింగాలగూడెం మార్కండేయ ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేక పూజలు శివలింగానికి అభిషేకం చేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : తాళ్లగడ్డ బోటింగ్ ఏరియాలో కొలువైన ఉమామహేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహాలను మంత్రి కోమటిరెడ్డి ఎమ్మెల్యేలు బీఎల్ఆర్, కుందూరు జయవీర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు రామలింగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు

శివ నామస్మరణతో మార్మోగిన ఏలేశ్వరం గుట్ట

ఏలేశ్వరం గుట్టపైకి దర్శనానికి వెళ్తున్న భక్తులు

నందికొండ: దక్షిణ కాశీగా, శ్రీశైల ఈశాన్య ద్వారంగా ప్రసిద్ధి చెందిన ఏలేశ్వర(మల్లయ్య) గుట్ట మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం శివనామస్మరణతో మార్మోగింది. ఏలేశ్వర గుట్టపై ఉన్న కాత్యాయనీ సమేత ఏలేశ్వర స్వామి ఆలయాలకు తెలంగాణ, ఆంధ్రా ఇరురాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో గుట్ట పరిసరాలు జనసంద్రంగా మారింది. భక్తులు కృష్ణానదిలో పుణ్య స్నానాలు ఆచరించి శివయ్యకు బోనాలు వండి శివయ్య వేషధారణలు, బోనాలతో గుట్టపైకి కాలినడకన నడుచుకుంటూ వెళ్లి తమ మొక్కులను భక్తులు తీర్చుకున్నారు. హిల్‌కాలనీ ముత్యాల బ్రహ్మయ్య బ్రదర్స్ ఏలేశ్వరం వెళ్లి వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించారు. గుట్టపై సీఐ ధనుంజయ్ ఆధ్వర్యంలో బందోబస్త్ ఏర్పాటు చేశారు.

ప్రత్యేక లాంచీల ఏర్పాటు

ఏలేశ్వరం గట్టుకు పర్యాటక సంస్థ ప్రత్యేక లాంచీలను నాగార్జునసాగర్ హిల్‌కాలనీ నుంచి నడిపారు. పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా లాంచీలను నడిపినట్లు లాంచీ స్టేషన్ మేనేజర్ హరిబాబు తెలిపారు.

ఓం నమః శివాయ

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- వైభవంగా మహా శివరాత్రి వేడుకలు
- ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీలు
- పలు ప్రాంతాల్లో అన్నదానం

రామగిరి, మార్చి 8 : మహా శివరాత్రి వేడుకలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి భక్తులు ఆలయాల్లో బారులు దీరారు. 'హర హర మహాదేవ శంభో శంకర', ఓం నమ ః శివాయ నామస్మరణలతో మార్మోగాయి. శివుడికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. కాగా తిరుమలగిరి(సాగర్) మండలం రంగుండ్లతండాలో వెలసిన భగుడు శివుడు స్వామి వారిని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. చెర్వుగట్టు జడల రామలింగేశ్వరాలయం, నకిరేకల్‌లో రామలింగేశ్వరాయాల్లో ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు, కొండమల్లేపల్లి మండలకేంద్రంలోని సీతారామ చంద్రమౌళ్వీర ఆలయం, చందంపేట మండలం దేవరచర్ల మునిస్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే బాలూనాయక్,వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వరాలయంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్, పానగల్ ఛాయా సోమేశ్వరాలయంలో మాజీ నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, అనుముల మండలం పేరూరు స్వయం భూసోమేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పెద్దవూర మండల పిన్నవూరలో శివలింగానికి మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ట్రస్మా ఆధ్వర్యంలో పానగల్ ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాలకు, పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులను తరలించేందుకు 40 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సు సర్వీసును ఉదయం నుంచి సాయంత్రం వరకు నడిపించారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఏడాది శివరాత్రి వేడుకలకు ఉచిత బస్ సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్మా నాయకులు గట్ల అనంతరెడ్డి, యానాల ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు.

నల్లగొండ: ఛాయా సోమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దంపతులు



తిరుమలగిరి(సాగర్) : రంగుండ్లలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



హాలియా: పేరూరు శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

పెద్దవూర: పిన్నవూర గ్రామంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి

వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

వాడపల్లిలో ప్రముఖుల పూజలు

దామరచర్ల, మార్చి 8: మండలంలోని వాడపల్లిలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పలు ప్రాంతాల నుంచి ఉదయం నుంచి అధికంగా తరలివచ్చారు. కృష్ణామూసీ నదుల సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి, లక్ష్మీనర్సింహాస్వామి ఆలయాల్లో దైవదర్శనం చేసుకున్నారు.మున్నూరుకాపుసంఘం ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు అందించారు.

ప్రముఖులు పూజలు

మహాశివరాత్రి సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి,లక్ష్మీనర్సింహాస్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూజలు చేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి ఉన్నారు. అనంతరం స్థానిక ఇండియా సిమెంట్ కర్మాగారం ఏర్పాటు చేసిన ఉచిత అన్నదానం ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నదీతీరంలో ఏర్పాటు చేసిన షవర్లు, విద్యుత్తు లైన్లు ప్రారంభించారు. మిర్యాలగూడ రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి అపూర్వరవళి తన కుటుంబ సభ్యులతో కలిసి దైవదర్శనం చేసుకున్నారు. వీరికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

దామరచర్ల :వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వర ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు

పానగల్ ఛాయా సోమేశ్వరాలయంలో దర్శనం కోసం బారులు దీరిన భక్తులు

చిట్యాల శివాలయంలో బారులు దీరిన భక్తులు

దామరచర్ల : వాడపల్లిలో మిర్యాలగూడ జడ్జి అపూర్వ రవళిని ఆశీర్వదిస్తున్న అర్చకుడు

కట్టంగూర్: శివాంజనేయ లక్ష్మీనర్సింహ ఆలయంలో పూజల చేస్తున్న భక్తులు

నిడమనూరు : వెంగన్న గూడెం శివాలయంలో దర్శనం కోసం బారులు దీరిన భక్తులు

మర్రిగూడ : మేటిచందాపురంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి

చందంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే బాలూనాయక్

కంబాలపల్లిలో పల్లె దవాఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట, మార్చి 8 : చందంపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మండలంలోని కంబాలపల్లి గ్రామంలో పల్లె దవాఖాన, గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించి, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే బొల్లారంలో సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంబాలపల్లి, పొగిళ్లలో నిర్మిస్తున్న లిఫ్టు పూర్తయితే కంబాలపల్లి, రేకువలయం, పాత కంబాలపల్లి, పొగిళ్ల, సర్కిల్‌తండాల్లో సుమారు పదివేల ఎకరాలకు సాగు నీరు అందనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని దేవరచర్ల మునిస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బాలూనాయక్ పూజలు నిర్వహించారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని, తాగునీటి వసతిని ఆయన ప్రారంభించారు. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతీచందు నాయక్, జాన్‌యాదవ్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, జడ్పీటీసీ బుజ్జీలచ్చిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నల్లగొండ పీఆర్టీయూ భవన్‌లో కేక్ కట్ చేస్తున్న మహిళలు

కొండమల్లేపల్లిలో కేక్ కట్ చేస్తున్న మహిళలు

దేవరకొండరూరల్, మార్చి 8 : అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో మహిళ ప్రజాప్రతినిధులు, అధికారులను సన్మానించారు. కేక్ కట్ చేశారు.

- దేవరకొండ మండలం మైనంపల్లి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలూనాయక్ పాల్గొని మాట్లాడారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీని మహిళలంతా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన బహుమతులు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, చందంపేట ఎంపీపీ పార్వతీచందూనాయక్, ఎంపీటీసీ గౌతమిరాంసింగ్, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి పాల్గొన్నారు.
- రామగిరి : నల్లగొండలోని పీఆర్టీయూటీఎస్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం మహిళ విభాగం నాయకులు కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మాట్లాడుతూ కుటుంబ అభివృద్ధి మహిళల పాత్ర గొప్పదన్నారు. అనంతరం పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు డి.కళావతి, జిల్లా మహిళా బాధ్యురాలు నారాయణ కవిత ఆధ్వర్యంలో 200మంది మహిళా ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు డీవీఎస్ ఫణికుమార్, కాలం నారాయణరెడ్డి, డీటీఓ సంపూర్ణ, డాక్టర్ కీర్తిరెడ్డి, ఎంఈఓ అరుంధతి, గెజిడెట్ హెచ్ఎం అరుణశ్రీ, వనం పద్మ, సువర్ణ పాల్గొన్నారు.
- నిడమనూరు: ముకుందాపురం అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ రాజ రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ అంబటి మణెమ్మను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గుర్రం వెంకటేశం సీడీపీఓ గంధం పద్మావతి ఎంపీటీసీ మంజులాశ్రీనివాస్ పాల్గొన్నారు.
- త్రిపురారం: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఇండిపెండెంట్ యూత్ ఆధ్వర్యంలో తాసీల్దార్ గాజుల ప్రమీల, ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్యప్రభ, ఆర్ఐ ఝాన్సీ, ఎంపీటీసీ చిలుముల బుచ్చమ్మ, అంగన్‌వాడి, వైద్య సిబ్బంది, కార్మిక సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎం పీఓ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.
- కొండమల్లేపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ పాఠశాలలో మహిళలకు సన్మానించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ దివ్యారెడ్డి మాట్లాడుతూ మహిళలు సామాజిక, రాజకీయ, ఆర్థిక, పురోభివృద్ధిని సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సర్వేయర్ స్వప్న, సంగీతరెడ్డి, ఆర్ఐ శ్యామ్‌సందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, నరేందర్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మైనర్ల మృతి

కొండమల్లేపల్లి, మార్చి 8: జిల్లాలో వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మైనర్లు మృతి చెందారు. గుర్రంపోడ్ మండలం తేనేపల్లి గ్రామానికి చెందిన రాసిక లక్ష్మయ, సునీత దంపతుల కుమారుడు రాసిక మణికంఠ(16) బైక్‌పై అమ్మమ్మ గ్రామం నాంపల్లి మండలం ముష్టిపల్లికి వచ్చి తిరిగి పయనమయ్యాడు. కొండమల్లేపల్లి వస్తున్న క్రమంలో కొత్తబావి గ్రామ సమీపంలోని బైక్ అదుపుతప్పి రోడ్డు పక్క గల మిషన్ భగీరథ వాటర్ ఎయిర్ వాల్ సిమెంట్ పిల్లర్‌ను ఢీ కొట్టాడు. ప్రమాదంలో మణికంఠ ఛాతికి, తలకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం హైదరబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తల్లిదండ్రులు రాసిక చంద్రయ్య, సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంమ్మూర్తి తెలిపారు.

మిర్యాలగూడలో స్కూటి అదుపు తప్పి మరో మైనర్ ..

మిర్యాలగూడ రూరల్ : స్కూటి అదుపు తప్పి కింద పడడంతో మైనర్ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన మిర్యాలగూడ మండలం మైసమ్మకుంట తండాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన తేజావత్ రమేశ్‌కు ఇద్దరు కుమారులు. లక్ష్మణ్, ప్రభాస్ ఇద్దరు మైనర్లే. గురువారం సాయంత్రం వారు తాగు నీరు(ఫిల్టర్ వాటర్) కోసం వాటర్‌ట్యాంకుతండాకు వెళ్లారు. అనంతరం క్యాన్‌లో నీటి తీసుకొని ఇంటికి బయల్దేరారు. ఈ క్రమంలో ప్రభాస్ స్కూటిని వేగంగా నడిపి అదుపు తప్పి కింద పడ్డారు. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ ప్రభాస్(12) మృతి చెందాడు. కాగా ప్రభాస్ పుట్టిన రోజు కూడా కావడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తండ్రి రమేశ్ ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఉమాపతి రావు తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ వీరబాబు మాట్లాడుతూ మైనర్లకు ఇట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వొద్దని,అలా అనుమతిస్తే తల్లిదండ్రులు కూడా అర్హులవుతారని పేర్కొన్నారు.

ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి : సీపీఎం

నిడమనూరు, మార్చి 8 : ఎండిన వరి పంటలకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బృందం ఆయకట్టు, నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో బోర్లు, బావుల కింద సాగు చేసిన పంటలకు సాగు నీరు అందక పొట్ట దశలో ఎండిపోతున్నాయన్నారు. ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపడం ద్వారా భూగర్భజలాలు పెరిగే అవకాశమున్నందున ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

యాదగిరిగుట్ట ఆలయ ముఖ మండపం ధగధగ

ద్యుద్దీపాలంకరణతో ధగధగలాడుతున్న ఆలయ ముఖ మండపంలోని ఉపాలయం

యాదగిరిగుట్ట, మార్చి 8 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి వార్షిక బ్ర హ్మోత్సవాలకు ఆలయం ముస్తాబవుతున్నది. ఆలయమంతా రం గురంగుల విద్యుద్దీపాలంకరణ అమర్చే పనులను ఆలయ అధికారులు ప్రారంభించారు. శుక్రవారం ఆలయ ముఖ మండపమంతా రంగురంగుల విద్యుద్దీపాలను అమర్చారు. ఉపాలయాలు, మొదటి ప్రాకార మండప ప్రహరీతోపాటు వివిధ ప్రాంతాల్లో విద్యుద్దీపాలు అమర్చడంతో ముఖ మండపం ధగధగలాడుతూ భక్తులను ఆకట్టుకుంటున్నది.

లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ చేయూత

నకిరేకల్, మార్చి 8 : వికారాబాద్ జిల్లా బట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన నారాయణరెడ్డి కుమారుడు రాజేందర్ రెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ బొల్లారం రోడ్డులో గల మమత దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. రాజేందర్‌రెడ్డికి ఏడాది క్రితం రెండు కిడ్నీలు ఫెయిల్ అవడంతో తండ్రి నారాయణరెడ్డి తన కిడ్నీ దానం మిచ్చాడు. కిడ్నీ, నిమోనియా చికిత్స కోసం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారిని ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఈమేరకు శుక్రవారం వారి స్వగృహం సల్బత్తాపూర్ కు వెళ్లి రూ.20 వేలు అందజేశారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యుడు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327966

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-AI

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న కొనుగోలుతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ సల్లగొండ.
సల్లగొండ: 9182777626 | సల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | హుజూర్‌నగర్: 9182777638

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు అయిన (1) శ్రీమతి మేకల కళావతి ఆలియాస్ పూలమ్మ, భర్త వీరా రెడ్డి, నివాసం: ఇంటి నం. 5-43, భారత్‌నగర్, ఉప్పల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా - 500039, (2) గోనె రోజా భర్త అంజి రెడ్డి, నివాసం: ఇంటి నం. 2-9-28, భారత్‌నగర్, ఉప్పల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500039 గారు ప్రతివాదులైన (1) ఏనుగు కొండల్ రెడ్డి, తండ్రి లేట్ క్రిష్ణారెడ్డి, (2) ఏనుగు లావణ్య, భర్త లేట్ జంగారెడ్డి, (3) ఏనుగు చందన, భర్త రాకేశ్ రెడ్డి, (4) ఏనుగు కార్తిక్, తండ్రి లేట్ జంగారెడ్డి గారల పైన ఈ క్రింది షెడ్యూలు భూమి పైన గౌరవనీయ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, భువనగిరి కోర్టు నందు ఓ.యస్.నం. 22/2024 వారి యొక్క 2/4వ భాగమునకు పార్టిషన్ దావా వేసియున్నారు. ఇట్టి దావా పైన తెలిపిన కోర్టు నందు పెండింగులో ఉన్నది. షెడ్యూలు: యాదాద్రి-భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలము, మైలారం రెవెన్యూ గ్రామములోని సర్వే నం. 319 విస్తీర్ణం ఎ. 01-10 గుంటలు, సర్వే నం. 323 విస్తీర్ణం ఎ. 00-04.75 గుంటలు, సర్వే నం. 324 విస్తీర్ణం ఎ. 00-30 గుంటలు, సర్వే నం. 332 విస్తీర్ణం ఎ. 07-13 గుంటలు, మొత్తం విస్తీర్ణము ఎ. 09-17.75 గుంటల భూమి. పై దావా విషయాన్ని మరుగున పరచి పైన తెలిపిన వారు (1) ఏనుగు కొండల్ రెడ్డి, తండ్రి లేట్ క్రిష్ణారెడ్డి, (2) ఏనుగు లావణ్య భర్త లేట్ జంగారెడ్డి (3) ఏనుగు చందన, భర్త రాకేశ్ రెడ్డి, (4) ఏనుగు కార్తిక్ తండ్రి లేట్ జంగారెడ్డి పైన తెలిపిన షెడ్యూలు భూమిని ఇతరులకు అమ్మజూపుచున్నారని తెలియ వచ్చినది. కావున ఇట్టి భూమిని ఇతరులు ఎవరూ కొనకూడదని ఈ పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించడమైనది. ఇట్టి దానికి విరుద్ధంగా ఇతరులు ఎవరైనా కొనుగోలు చేసినచో నా క్లయింటు తీసుకోబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని హెచ్చరించడమైనది.
ఇట్లు: వల్లందాసు వెంకటయ్య గౌడు, అడ్వకేటు,
ఇంటి నం. 1-3-436/1/ఎ, బంజారాహిల్స్, భువనగిరి
యాదాద్రి-భువనగిరి జిల్లా, సెల్: 9885489102
భువనగిరి, తేదీ: 08.03.2024